WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguJyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 108 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం28 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

# గవర్నర్‌కు గుండె శస్త్రచికిత్స

## పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి



**గచ్చిబౌలి (హైదరాబాద్):**
రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా బుధవారం గుండె నొప్పితో హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండెలో బ్లాక్స్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే శస్త్రుచికిత్స చేసి స్టెంట్ వేశారు. ప్రస్తుతం గవర్నర్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఉదయం ఆసుపత్రిలో గవర్నర్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. సీఎం వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు.



## ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ

- పుతిన్‌తో కీలక భేటీ
- భారత్, రష్యా సంబంధాలపై చర్చ
- నాలుగు రోజుల పాటు రెండు దేశాల్లో పర్యటించనున్న ప్రధాని మోదీ
- బిష్కెక్‌లో 26వ షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు

## ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో

# పౌష్టికాహారం

- తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు గుడ్‌న్యూస్.
- ఆగస్టు 31 నుండి మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించే పథకాన్ని ప్రారంభించనుంది.
- హరేకృష్ణ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఆధునిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 42 వేల మందికి పైగా విద్యార్థులకు ఈ సేవలు అందనున్నాయి.



**హైదరాబాద్**
ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేసింది. మంచిర్యాల జిల్లా పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూఫ్ టాప్ ఆటోమేటెడ్ సెంట్ర లైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేశారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులు, హరేకృష్ణ ఫౌండేషన్ సహకారంతో 42 వేల మంది విద్యార్థులకు ఒకే సమయంలో అల్పాహారం, 5 వేల మంది కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు అర్ధాకలితో ఉండకూడదన్న నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అల్పాహార పథకం మంచిర్యాల జిల్లా లో ఆగస్టు 31వ తేదీన ప్రారంభం కానుంది. ఈ కిచెన్‌కు హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఆధునిక - మిగతా3లో



# మాకు ఏ భేషజాలు లేవు

## రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధానినీ కలుస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్**
హైదరాబాద్--ువిజయవాడ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది ప్రాణాలను కోల్పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని రోడ్లు, జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి గురు వారం సమీక్షించారు. ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాదాలపై మంత్రి ఆరా తీశారు. హైదరాబాద్--విజయవాడ రహదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్‌పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు, హైమాస్క్ లైట్స్ పనుల - మిగతా3లో



## ధరల మంటలు..

# కుటుంబ బడ్జెట్ బేజారు



- పేద, మధ్య తరగతి కుటుంబాల బెంబేలు.. కుటుంబ బడ్జెట్ బేజారు
- 6.32 శాతం ద్రవ్యోల్బణంతో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం
- దేశ సగటు ద్రవ్యోల్బణం 4.45 శాతం.. పెరిగిన ఉల్లి, కూరగాయలు, పప్పుల ధరలు
- రానున్న రోజుల్లో మరింత పెరిగే ముప్పు.. ధరల కట్టడికి సర్కారు చర్యలే కీలకం

**హైదరాబాద్**
నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడి వంటింటి బడ్జెట్‌ను తలకిం దులు చేస్తున్నాయి. కూరగాయలు, ఉల్లిగడ్డ, పప్పులు, ఇతరత్రా కిరాణా వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో మధ్యతర గతిపై భారం పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ధరల పెరుగుదల కొనసాగుతున్నప్పటికీ... రాష్ట్రంలో అది మరికొంత అధికంగా ఉండటం ఆందోళనను కలిగిస్తోంది. ప్రధాన రాష్ట్రాల్లో దేశంలోనే అత్యధికంగా తెలంగాణ రిటైల్ ద్రవ్యో ల్బణం 6.32% నమోదవడం కలవరం రేపుతోంది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసి న వినియోగదారుల ధరల సూచీ గణాంకాల్లో ఈ పరిస్థితి వెల్లడైంది. తెలంగాణ తరువాత ఏపీలో ద్రవ్యోల్బణం 5.72% ఉండగా, తమిళ నాడులో 5.44%, మధ్యప్రదేశ్‌లో 4.91%, కర్ణాటకలో 4.89%గా ఉంది. దేశం సగటు ద్రవ్యోల్బణం 4.45%గా నమోదైంది. ఈ పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణలోనే కూరగాయలతోపాటు నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. జూలైలో దేశవ్యాప్తంగా రిటైల్ ద్రవ్యోల్బణం 4.45%గా ఉండగా, ఆహార - మిగతా3లో



## భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా

- 2036 ఒలింపిక్స్‌కు సిద్ధమవ్వాలి: మోదీ
- డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడటంలో క్రీడల పాత్ర కీలకమని వ్యాఖ్య
- 2036 ఒలింపిక్స్ కోసం ఇప్పటి నుంచే అథ్లెట్లను సిద్ధం చేయాలని పిలుపు

# నేపాల్ వరద విధ్వంసం

- 359కి చేరిన మృతుల సంఖ్య
- 288 మంది భారతీయలు గల్లంతు
- నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు తెలిపిన విదేశాంగ శాఖ
- టిబెట్‌లోని మరో 200 మంది భారతీయులు భారత్ సాయం కోరినట్లు వెల్లడి
- 359 మంది మృతి

**హైదరాబాద్**
నేపాల్‌లో ఆకస్మిక వరదల్లో మృతిచెందిన వారి సంఖ్య గంటగంటకూ పెరుగుతోంది. మృతుల సంఖ్య 359 దాటినట్లు నేపాల్ పోలీసులు ప్రకటించారు. 910 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో 288 మంది భారత పర్యటకులు ఉన్నారు. ఉప్పెనలా వరద, బురద ముంచెత్తడంతో వేలాది ఇళ్లు, పలు వంతెనలు నామరూపా ల్లేకుండా పోయాయి. అనేక చోట్ల భారీ ఎత్తున బురద మేట వేసింది. సమాచార వ్యవస్థ దెబ్బతినడంతో - మిగతా3లో

# హీటెక్కిస్తున్న కాంగ్రెస్ రాజకీయం



- చివరి నిమిషంలో ట్విస్ట్ ఉంటుందా?
- కొండా సురేఖ ఎపిసోడ్‌లో హైటెన్షన్
- ఖర్గేతో భట్టి భేటీ.. ఎమ్మెల్యేలు, మంత్రుల అభిప్రాయాలపై ఆరా
- ఢిల్లీకి త్వరలో సీఎం, పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం?

# కూకట్‌పల్లిలో కాంగ్రెస్‌కు భారీ ఊపు.. అల్లాపూర్‌లో భారీగా చేరికలు





**ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే ఆకర్షణ**
**బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు**
**క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి... బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**
కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సమక్షంలో ఘనంగా జరిగింది. పార్టీలో చేరిన వారికి బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**కాంగ్రెస్‌పై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం**
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో సానుకూల స్పందన పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం**
కాంగ్రెస్ పార్టీని కూకట్‌పల్లి నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త భాగస్వామ్యం కావాలని బండి రమేష్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలికిన ఆయన.. కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీకి బలంగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు. రాబోయే రోజుల్లో మరింత మంది కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని, అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అల్లాపూర్ శివాజీనగర్‌లో జరిగిన భారీ చేరికలతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఈ చేరికలు మరింత దోహదపడతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజల ఓటు హక్కును కాపాడాలి.. 22ఏలో చేర్చిన ఆస్తులను వెంటనే తొలగించాలి



**ఎస్ఐఆర్‌పై ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి**
**ఓట్లు గల్లంతైన వారికి తిరిగి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలి**
**22ఏ భూముల అంశంలో ప్రజలకు అండగా నిలవాలి.. ప్రభుత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**
**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్‌పల్లి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజల ఓటు హక్కును పరిరక్షించడంతో పాటు ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. గురువారం కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై విస్తృతంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని, ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి సరైన దిశానిర్దేశం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వివిధ కారణాలతో ఓట్లు గల్లంతైన లేదా జాబితాలో పేర్లు కనిపించని వారికి తిరిగి ఓటు హక్కు కల్పించేలా సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన దరఖాస్తులు చేయించేందుకు పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. "ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలి" అని కృష్ణారావు పేర్కొన్నారు. 22ఏ భూముల అంశంపై ప్రజలకు అండగా నిలవాలి అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న 22ఏ భూముల సమస్యపై కూడా ఎమ్మెల్యే కీలక సూచనలు చేశారు. తమ ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడంతో ఆందోళనకు గురవుతున్న ప్రజలకు పార్టీ నాయకులు ధైర్యం చెప్పాలని, వారికి అండగా నిలవాలని సూచించారు. బాధితులు సంబంధిత రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకునే విధంగా అవసరమైన సూచనలు, సహకారం అందించాలని కోరారు. ప్రైవేటు ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ఉద్దేశించిన నిబంధనల పరిధిలో ప్రైవేటు ఆస్తులు ఎలా చేరాయి? అనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఆందోళన చెందుతున్న సమయంలో ప్రభుత్వం కనీసం మానవతా దృక్పథంతో వారికి భరోసా కల్పించకపోవడం బాధాకరమని కృష్ణారావు విమర్శించారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి అపోహలు, ఆందోళనలను తొలగించేలా స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

**ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజల్లో ఉండాలి**
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పార్టీ నాయకులకు సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై నిరంతరం పోరాడాలని, బాధితులకు అండగా నిలవాలని అన్నారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా సవరణ, 22ఏ భూముల సమస్య వంటి అంశాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 22ఏ నిబంధనల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, అనవసరంగా చేర్చిన ఆస్తులను యథాస్థితికి తీసుకురావాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావుతో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ గౌతమి హాస్టల్‌లో అర్ధరాత్రి హల్‌చల్



**జూనియర్ విద్యార్థులపై దాడి, హాస్టల్ గది ధ్వంసం**

**కూకట్ పల్లి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**
జేఎన్‌టీయూహెచ్ గౌతమి బాయ్స్ హాస్టల్‌లో గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో సీనియర్ విద్యార్థులు హల్‌చల్ చేసిన ఘటన కలకలం రేపింది. మంజీరా బాయ్స్ హాస్టల్‌కు చెందిన సీనియర్ విద్యార్థులు మద్యం సేవించి గౌతమి హాస్టల్‌లోని 3వ అంతస్తుకు వచ్చి, అక్కడి జూనియర్ విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషిస్తూ బయటకు రావాలని బెదిరించినట్లు విద్యార్థులు ఆరోపించారు. జూనియర్లు భయంతో రూంలో గడియ పెట్టుకొని బయటకు రాకపోవడంతో హాస్టల్ గది తలుపులు, అద్దాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, సీసీటీవీ ఆధారాలు అందుబాటులో ఉన్నాయని, ఘటన సమయంలో విధుల్లో ఉన్న హాస్టల్ సెక్యూరిటీ సిబ్బంది కూడా విషయాన్ని గమనించినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై గౌతమి హాస్టల్ విద్యార్థులు జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ ఘటనపై కమిటీ ఏర్పాటు చేసి, యూనివర్సిటీ ఆస్తులను ధ్వంసం చేసిన విద్యార్థులతో పాటు ర్యాగింగ్/వేధింపులకు పాల్పడుతున్న విద్యార్థులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను యూనివర్సిటీ యాజమాన్యం తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వ విద్యాలయ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్, వర్షిత్, కోటేష్, సాయిరాం, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభలో పాలుగోన్న BRS నాయకులు



భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గ్రండ్ర జ్యోతి గారి అధ్యక్షతన జరిగిన తెలంగాణా ఉద్యమకారులు నర్సంపేట మాజీ మీరా పెద్ది సుదర్శన్ రెడ్డి గారి సంతాపసభలో ముఖ్య అధితి గా పాలుగోన్న మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ గారు మాజీ మీరా గ్రండ్ర వెంకటరమణ రెడ్డి మరియు నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న BRS సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ మాజీ వీరా రమేష్ నాయక్ మాజీ జ్ఞా సరోజ హరికిషన్ మాజీ సర్పంచ్ లు మాదాసు రవి బాధవత్ రవి మరియు ఇదునూరి వెంకటేశ్వర్లు తదితరులు

## శుభాకాంక్షలు తెలియచేసిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ గార్లు



ఈరోజు నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్ గారి జన్మదిన వేడుకలు స్థానిక గెస్ట్ హౌస్ లో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిదులు గా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ గార్లు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమం లో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ౦ష సెల్ మండల అధ్యక్షులు పోలిశెట్టి భాను గారు మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు కక్కెర్ల నాగయ్య వార్డ్ సభ్యులు దేవానబోయిన విజేందర్ చల్లా విష్ణు మౌటం కృష్ణశీ రాజు చొప్పరి సాయి అలంకానిపేట మాజీ సర్పంచ్ ఇదంపాక ప్రకాష్ వెంకటాపూర్ మాజీ సర్పంచ్ వంగాల బాబు అంబేద్కర్ యూవజన సంఘ అధ్యక్షులు ఇదునూరి శివాజి స్వామిమూసినా సారయ్య కొంగర వేణు కొమ్ము దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**ఏఈఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించిన కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు కవేటి నాగార్జున**

**కూకట్‌పల్లి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**
కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని వార్డు కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వార్డు సభ/గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రజలు, బీఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొం టున్న సమస్యలు, ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో తప్పకుండా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రతినిధులు వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పేర్కొంటూ ఏఈఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏఈఆర్‌ఓను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు కవేటి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పదవ తరగతి మిత్ర బృందం



అమీన్‌పేట వాస్తవ్యులు డెక్క ప్రతిభ--సాంబరాజ్ దంపతుల కుమారుడు డెక్క ఆర్విక్ రాజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పదవ తరగతి మిత్ర బృందం పాల్గొని ఆర్విక్ రాజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నక్షత్ర యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు నరేష్, నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, నెక్కొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు బొల్లా రంజిత్ యాదవ్, కుస విజేందర్, డెక్కా అనిల్, పత్తిపాక గ్రామ వార్డు సభ్యురాలు కవిత మహేందర్, సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విశాల్ పెరిఫెరల్స్ నందు కీక్రాన్ ఘన ప్రారంభోత్సవం








**తెలుగు జ్యోతి ఆగస్టు 27 హైదరాబాద్ :**
ప్రపంచ ప్రఖ్యాత కీలక ఫలకములు ఇక అందుబాటులో – తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విశాల్ పెరిఫెరల్స్ తో కీక్రాన్ భాగస్వామ్యం, అంతర్జాల వాణిజ్యం మరియు చరవాణి అనువర్తనం ద్వారా భారతదేశ వ్యాప్తంగా లభ్యంహైదరాబాదు నగరంలోని విశాల్ పెరిఫెరల్స్ నందు జరిగిన కీక్రాన్ ఘన ప్రారంభోత్సవ వేడుకకు నటీమణులు రితూ చౌదరి, కుషితా కల్లపు, నటుడు గీతానంద్ తదితరులు విచ్చేసి శోభను చేకూర్చిరి.సోమవారము నాడు హైదరాబాదు బేగంపేటలోని విశాల్ పెరిఫెరల్స్ నందు జరిగిన ప్రపంచ ప్రఖ్యాత కీలక ఫలకములైన కీక్రాన్ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమమున విశాల్ పెరిఫెరల్స్ నుండి శ్రీ వికాస్ హిసారియా, కీక్రాన్ ప్రాంతీయ విక్రయ ప్రబంధకులు శ్రీ రవీంద్ర సింగ్, కీక్రాన్ సంస్థ నుండి శ్రీ సౌరభ్ మిశ్రా, నటీమణులు రితూ చౌదరి, కుషితా తదితరులు పాల్గొనిరి.

# పోరుమామిళ్లలో శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సినీ నిర్మాత దిల్ రాజ్ మరియు సినీనటుడు వంశీకృష్ణ







**తెలుగు జ్యోతి ఆగస్టు 27 ఆంధ్రప్రదేశ్:**
పోరుమామిళ్లలో ఘనంగా శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కడప జిల్లా పోరుమామిళ్లలో శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు సతీసమేతంగా, యువ కథానాయకుడు వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులకు వైఎస్సార్ సర్కిల్ నుంచి ఆలయం వరకు మంగళ వాయిద్యాలతో స్థలదాత, ఆలయ వ్యవస్థాపకులు జడపోలు శ్రీరామ్ కుటుంబ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న దిల్ రాజు దంపతులు, హీరో వంశీకృష్ణకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, భక్తులు, ప్రజలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.

# సనత్‌నగర్‌లో ఘనంగా విజయ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభం

**తెలుగు జ్యోతి ఆగస్టు 27 హైదరాబాద్ సనత్‌నగర్:**
సనత్‌నగర్‌లో విజయ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ మూడో శాఖను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆధునిక దంత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా సనత్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు సమీపంలోనే లభించనున్నాయని తెలిపారు. డా. విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ మూడో శాఖలో దంత పరీక్షలు, ఇంప్లాంట్ చికిత్సలు, దంత శుభ్రత, దంత సమస్యలకు అవసరమైన వివిధ వైద్య సేవలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని డా. విజయలక్ష్మి తెలిపారు.






ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, స్థానిక ప్రముఖులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొని డా. విజయలక్ష్మికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా దంపనబోయిన శ్రీనివాస్ గారి కుమార్తె వివాహము

**హాజరైన ప్రముఖులు బంధువులు మిత్రులు**

**తెలుగు జ్యోతి ఆగస్టు 27 హైదరాబాద్ :**
ఈ రోజు 27.08.2026 తేదీ గురువారం ఉదయం 11.07 నిముషాలకు హైదరాబాద్ జంట నగరాల శెట్టిబలిజ సంఘం (ఖీజూా) అధ్యక్షులు దంపనబోయిన - శ్రీమతి రూప గార్ల ఏకైక పుత్రిక చి "తేజస్విని "- వేణుగోపాల్ వివాహం ఖయా కన్వెన్షన్,గాజుల రామారం- బాలాజీ లేఔట్ లో అంగ రంగ వైభవంగా అతిరథ మహారథులు మధ్య వేద పండితులు ఆశీర్వదించారు.దీనికి హైదరాబాద్ నగర నలు మూలల నుండి శెట్టిబలిజ సోదరులు,మల్లారెడ్డి కాలనీ వాసులు,యండమూరి లే అవుట్ వాసులు,ద్వారకా నగర్ వాసులు,మహదేవపురం వాసులు,దేవేందర్ నగర్ వాసులు,గాజులరామారం, మోతినగర్,చుట్టుపక్కల కాలనీ వాసులు వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు .అలాగే ఖీజూా టీమ్ సభ్యులు పెచ్చెట్టి దేవేంద్రరావు,చెల్లుబోయిన ప్రసాద్,ఖాదీ కుమార్,పితాని శ్రీనివాస్ ,కుడుపూడి శ్రీనివాసరావు,దొంగ శ్రీనివాస్ యంద్ర లోకేష్,గుబ్బల రమణ,చిట్టూరి సుబ్రహ్మణ్యం,పీవీవీ సత్యనారాయణ,చింతపల్లి దుర్గా ప్రసాద్,కడలి విజయ్ భాస్కర్ ,వాసంశెట్టి శ్రీనివాస్, మల్లుల శ్రీనివాసరావు ,పంపన సత్యనారాయణ, గూడూరి త్రినాథ్,వేంద్ర చలపతి రావు,రాయుడు గణపతి, కుడుపూడి భాస్కర్,,లక్ష్మా రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్,ఆచంట మీూా పితాని సత్యనారాయణ మీూజ కౌరు శ్రీనివాస్,శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు,మీూజ రెడ్డి సుబ్రహ్మణ్యం,మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ,హైదరాబాద్ నుండి మాజీ మీూా కూన శ్రీశైలం గౌడ్,శేరిలింగంపల్లి మీూా అరెకపూడి గాంధీ,మీూజ శంభీపూర్ రాజు, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు,జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలువుల జగన్,సూరారం కార్పొరేటర్ సురేష్ రెడ్డి,మంత్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు









## క్రీడా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం గొప్పగా అభివృద్ధి చేస్తుంది






**మేర యువ భారత్ సభ్యుల కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దానిలో భాగంగా గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ లో మై భారత్ ఆధ్వర్యంలో యువత, క్రీడాకారులు విక్షించడానికి ప్రధానమంత్రి మోడీ లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్ సభ్యులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీడా సంస్కృతిని పునరుద్ధరించడానికి, అట్టడుగు స్థాయి నుండి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మక జాతీయ కార్యక్రమం ఖేలో ఇండియా అన్నారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామ స్థాయి నుంచి నగరాల వరకు ఆధునిక మైదానాలగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ఆలాగే యువత తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కోసం కృషి చేసుకోవాలని క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో క్రీడా రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ ప్రోగ్రాంలో జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడాకారుడు సాయి చరణ్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలింటర్లు శ్రీధర్, రేవంత్, రాజు ఇతర క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## 22ఏలో ఉన్న భూములను నిషేధిత జాబితా లోనుండి తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

**పార్టీ పైన బురదజల్లేందుకే ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు**
**ప్రజల్లో ఆదరభిమానం పెంచేందుకే ముసలి కన్నీరు కారుస్తున్నాడు**
**కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



**బాలానగర్, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమిస్తుందని ఈ నేపథ్యంలో ఆయన ఏం మాట్లాడుతున్నాడో ఆయనకైనా అర్థం అవుతుందో లేదో అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఉంటూ నన్ను చంపేయండి, లేకపోతే నేను ఉరి వేసుకుని చచ్చిపోతా అనడం ఎమ్మెల్యే స్థాయికి తగదని, కేవలం సహనం కోల్పోయిన మనుషులే ఇలా మాట్లాడతారని పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలను అడ్డం పెట్టుకుని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. 22ఏలో ఉన్న భూములను నిషేధిత జాబితా లోనుండి యుద్ధప్రాతిపదికన తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు సాగుతున్న నేపథ్యంలో, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీపైన బురద జల్లేందుకే ఆరోపణలు చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. ప్రజల్లో నేను ఉన్నాను అని చెప్పుకోవడానికే ఎమ్మెల్యే ఇలాంటి నాటకాలు ఆడుతున్నాడని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో కూడా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కుతా నా ప్రజలను ఏమీ అనకు అని చెప్పడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఏదోఒక సమావేశంలో నా ప్రజలూ..నా ప్రజలూ అంటున్న ఎమ్మెల్యే అదే ప్రజలమీద నీకు అంతగా ప్రేమ, విశ్వాసం ఉన్నట్లయితే అక్రమంగా సంపాదించిన వేల కోట్ల ఆస్తులను పేద ప్రజలకు పంచిపెట్టు అని సవాలు చేశారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలు చూడటానికి మొసలికన్నీరు కారుస్తూ చేసే డ్రామాలను కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఇక నమ్మరు అని పెర్కొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పే మాయ మాటలు నమ్మి మూడు సార్లు మోసపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కాంగ్రెస్ పార్టీలో చేరమని కోరలేదు గాకా కనీసం ఆహ్వానించనూ లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కుతా..నన్ను చంపేయండి..లేకపోతే నేను ఉరి వేసుకుని చస్తానని చెప్పే మాయ మాటలను కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు నమ్మొద్దని పిలుపు నిచ్చారు.

# బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క కుట్ర

మెదక్ ఎమ్మెల్యేలతో రహస్య మంతనాలు..
కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం
అటు గుంపుమేస్త్రీ, ఇటు బీజేపీతో దోస్తానా?
మంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రా వ్యాపార సంస్థలతో రూ. వేల కోట్ల పాల వ్యాపారం
గుంటనక్క, గుంపు మేస్త్రీ మధ్య లండన్ లో లలూచీ
లండన్ మీటింగ్ వివరాలు ఒక్కొక్కటిగా టీఆర్ఎస్ బయటపెడుతుంది
ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి
తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నాడు
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

తెలుగుజ్యోతి, హైదరాబాద్ ఆగస్టు 27:

బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారడని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

**బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్ర**

చేరదీసి రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు సిద్ధమయ్యాడని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కపెడుతూ బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నాడన్నారు. తాను ఏదీ ఆధారాలు లేకుండా మాట్లాడనని...ఇటీవలే మెదక్ జిల్లా ఎమ్మెల్యేలలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించాడని కవిత చెప్పారు. ఆ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ గొప్ప వ్యక్తి అని కానీ కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని ఆ మీటింగ్ లో హరీష్ రావు కామెంట్లు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు అటు గుంపు మేస్త్రీతో ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడన్నారు. బీజేపీ తో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. రాజ్ పుష్ప స్కైవాక్ ఓపెన్ విల్లాస్ లో బీజేపీ ముఖ్యనేతతో హరీష్ రావు తరచూ సమావేశం అవుతున్నారన్నారు. పాలల్లో పసుపు, మిరియాలు వేసుకోని తాగే ఆ నేత గురించి గూగుల్ చేస్తే తెలిసిపోతుందన్నారు. ఆయనతో మీటింగ్ ఉన్న రోజు హరీష్ రావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు తాను బీఆర్ఎస్ లో లేనని ఆ పార్టీ ఎటు పోయిన సరే తనకు సంబంధం లేదని కవిత అన్నారు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్న గుంటనక్క గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

**లండన్ లో గుంటనక్క, గుంపు మేస్త్రీ లాలూచీ**

బీజేపీ తో మాత్రమే కాకుండా గుంపు మేస్త్రీతోనూ ఈ గుంటనక్కకు లాలూచీ ఉందన్నారు. ఇటీవలే వీళ్లు లండన్ లో రహస్యంగా సమావేశమై అగ్రిమెంట్ చేసుకోని లాలూచీ పడ్డారని చెప్పారు. ఒకవేళ గుంటనక్కతో గుంపు మేస్త్రీకి ఎలాంటి లాలూచీ లేకపోతే ఆయన్ను క్విడ్ ప్రో కో కింద అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు హెల్త్ మినిస్టర్ గా ఉన్న సమయంలో నారాయణ, చైతన్య కాలేజ్ లకు నెలకు రూ. 5 కోట్ల పాలు పోశారన్నారు. 8 ఏళ్ల పాటు ఆ రెండు సంస్థల ద్వారా 960 కోట్లు దండుకున్నారన్నారు. అంతేకాకుండా కామినేని, యశోద, కిమ్స్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్స్ కు కూడా పాలు సరఫరా చేశారన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో కిందకు రాదా అని కవిత ప్రశ్నించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంశంలో హరీష్ పేరు ఎత్తిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా వీరి మధ్య లండన్ లో లలూచీ అయ్యిందన్నారు. ఆ లాలూచీ కి సంబంధించిన వివరాలను టీఆర్ఎస్ తరపున ఒక్కొక్కటిగా బయటపెడతానని కవిత చెప్పారు.

**రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ**

అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని కవిత మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ కు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అన్నారు. తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ వాదులను, దళితులను ఇష్టానుసారంగా తిట్టిన వ్యక్తికి బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి దాన్ని రౌడీలకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. అటు యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే ముఖ్యమంత్రి పట్టించుకోలేదని కవిత గుర్తు చేశారు. ఆతని మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో తండ్రి పేరు లేదని, అందులో ఎన్నో కాలమ్ లు ఖాళీగా పెట్టారని మండిపడ్డారు. వేరే కేసులలో కూడా ఇదే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా అంటూ ప్రభుత్వాన్ని, డీజీపీని ప్రశ్నించారు. ఇలాంటి డొల్ల ఎఫ్ఐఆర్ ను నమోదు చేసినందుకు పోలీసులు సిగ్గుపడాలని కవిత వ్యాఖ్యనించారు. అదే భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రగతి భవన్ బారికేడ్లను గుద్దితేనే అతని జీవితాన్ని ఆగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు



చెందిన మైనార్టీ నాయకుని కుమారుడైనందుకే అలా చేశారన్నారు. కానీ ఆంధ్రా నాయకుల కొడుకు యాక్సిడెంట్ చేస్తే పట్టించుకోరా అని నిలదీశారు.

**అంతటా ఆంధ్రా పెత్తనమే**

రెడ్ కో ఛైర్మన్ గా, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ గా అటు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లలో కూడా ఆంధ్రా పెత్తనమే ఉందన్నారు. బయోకాన్ లో తెలుగు మాట్లాడినందుకు 2 వందల మందిని తీసేస్తే ఈ ముఖ్యమంత్రి మాట్లాడడని కవిత అన్నారు. తెలంగాణ జలాలు ఆంధ్రా నాయకుల దోచుకుంటే కూడా ముఖ్యమంత్రికి సోయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకే ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా ఏజెంట్ గా మారారన్నారు. తెలంగాణ ఇందుకోసమో తెచ్చుకున్నామా అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం అమెరికా టూర్ కు కేంద్రం పర్మిషన్ ఇవ్వకపోతే ఆయనకు తెలంగాణ గుర్తుకు వచ్చిందన్నారు. కానీ తెలంగాణకు ఇన్ని నష్టాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా తెలంగాణ వారిని నియమించాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి పనిచేయాలని సూచించారు.

**వ్యవస్థీకృత నేరాలు చేసిన బీఆర్ఎస్**

కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ పూర్తిగా కాంప్రమైజ్ అయ్యిందని కవిత అన్నారు. పాల వ్యాపారం కోసం హరీష్ రావు, ఆంధ్రా దోస్తులు, రియల్ ఎస్టేట్ బిజినెస్ కోసం కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయ్యిందని ఇక తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అంటోందని కవిత చెప్పారు. కానీ అధికారంలో ఉండగా బీఆర్ఎస్ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిందని కవిత చెప్పారు. ఇరిగేషన్, పాలు వ్యాపారం ఒకరు, రియల్ ఎస్టేట్ ఒకరు, ఇసుక దందాను ఒకరు పంచుకున్నారన్నారు. నేరాలను వ్యవస్థీకృతంగా చేసిన బీఆర్ఎస్ కు మళ్లీ అవకాశం ఇద్దామా అంటూ ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని చెప్పారు. పారదర్శకమైన, అవినీతి లేని, కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చేందుకు తాము వచ్చామని కవిత చెప్పారు. తమ పార్టీకి అవకాశం ఇస్తే తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పారు.

## స్టాలిన్ నగర్ స్కూల్ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తా .. రామప్రభు..



**తెలుగుజ్యోతి, మియాపూర్ ఆగస్టు 27:**

మియాపూర్ డివిజన్ పరిధిలో గురువారం రోజు ఉదయం అట్టేపల్లి రామప్రభు స్టాలిన్ నగర్ కాలనీలో కాలినడకన పర్యటిస్తూ కాలనీ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారంపై చర్చించడం జరిగింది. అనంతరం స్థానిక పాఠశాలను సందర్శించి, హెడ్మాస్టర్ , ఉపాధ్యాయులను కలిసి పాఠశాలకు సంబంధించిన సమస్యలపై చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు యాకన్న గౌడ్, ఎంమోహన్,రామయ్య, రాజు, దేవేందర్, దస్తప్ప,కదరి రాజు, సాయి గౌడ్, కె శ్రీను, టి. ప్రదీప్,ఆంజనేయులు గౌడ్,పాషా,పల్లపు శ్రీను, పవన్ చక్రవర్తి, జి.రఘు గౌడ్, . మల్లేష్, ఎం. దుర్గేష్, ఎస్. గణేష్, ఎస్. శివ, పి. వెంకటస్వామి, కె. వేణు, రాములు, బి. నవీన్, రామ్ రెడ్డి, . మల్లేష్, సంతు సింగ్, తరుణ్, టి. శ్రీకాంత్,పండు తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు: నాగిశెట్టి వినీత్, అడప అజయ్,అట్టేపల్లి సోమేశ్వర్. అలాగే మండల ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్, సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే మా లక్ష్యం అని తెలిపారు.

## కైసర్ నగర్ లో రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లకు శ్రీకారం





కైసర్ నగర్ అభివృద్ధికి కొలన్ హన్మంత్ రెడ్డి కృషి.. రూ.1.20 కోట్లతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం
కైసర్ నగర్‌కు మహర్దశ.. కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రూ.1.20 కోట్ల నిధులు

తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్: ఆగస్టు 27

కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలోని 277వ డివిజన్ మహాదేవపురం పరిధిలోని కైసర్‌నగర్‌లో రూ. 1.20 కోట్ల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సీఎంసీ స్పెషల్ ఫండ్ ద్వారా మంజూరైన నిధులతో చేపట్టనున్న ఈ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కైసర్‌నగర్‌లోని శివాలయం రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.మహాదేవపురం కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 1.20 కోట్ల నిధులు మంజూరు చేయించిన కొలన్ హన్మంత్ రెడ్డికి కాలనీ వాసులు, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, మైనారిటీ నాయకులు షఫీ, సుల్తాన్ మీర్జా, దేవేందర్‌నగర్ అధ్యక్షులు అపజల్ భాయ్, వాలి భాయ్, ఫారూఖ్ ఖాన్, అజీమ్ భాయ్, మునావర్ భాయ్, ఝాఫర్, ఇమ్రాన్, అసిఫ్, మహేందర్, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో రియల్ జోరు

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్ర పారిశ్రామిక కేంద్రమైన శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పైడిభీమవరం, ఎచ్చెర్ల బెల్ట్‌లో స్థిరాస్తి వ్యాపారం మళ్లీ వేగం పుంజుకుంది. జాతీయ రహదారి అనుసంధానంతో ఉన్న ఈ కారిడార్‌లో ఫార్మా రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల విస్తరణ పనులు ఊపందుకోవడంతో నివాస స్థలాలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. పారిశ్రామిక వేత్తలు, కంపెనీల ఉద్యోగులతో పాటు స్థానిక ఇన్వెస్టర్లు ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుండటంతో లేఅవుట్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.పైడిభీమవరం పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటిది కావడంతో అక్కడ పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు,

# చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు: ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్

తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇంటికి వచ్చే ఆటోలలో వెయ్యాలని సూచన
పక్క కాలనీల ప్రజలే ఎక్కువగా రోడ్లమీద చెత్త వేస్తున్నట్లు గుర్తింపు
పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కాలనీ కమిటీ





**కూకట్ పల్లి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి) :**

చెత్తను రోడ్లమీద ఎక్కడ పడితే అక్కడ వేయద్దు అని ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్ అన్నారు. గురువారం ఆస్బెస్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నరేష్ ఆధ్వర్యంలో కాలనీలో గత 16 రోజులుగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్న వారిని గుర్తించి, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ చెత్త వేసేందుకు తీసుకొచ్చిన ఒక కవర్‌తో పాటు మరో చెత్త కవర్‌ను అందించి, ఇకపై చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని సూచిస్తూ వారిని ఇంటికి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎక్కువగా పక్క కాలనీలకు చెందిన ప్రజలు ఇక్కడ చెత్త వేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు వచ్చే చెత్త బండిలోనే తడి, పొడి చెత్తను వేయాలని సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, రామాలయం అధ్యక్షుడు శివకేశ్వర్, నామినేటెడ్ ఉపాధ్యక్షుడు పొన్నాల నాగరాజు, క్రాంతి రాథోడ్, మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ జాదవ్, నాగేంద్ర, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# బోనకల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మాగి ముఖేష్ ఏకగ్రీవ ఎన్నిక.....







**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 27 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా చోప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మాగి ముఖేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువతలో ఉన్న విశేష ఆదరణ, చురుకైన పాత్రే ఆయన ఎన్నికకు ప్రధాన కారణమైంది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఎస్పి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ అధ్యక్షతన బోనకల్ స్థానిక ఎస్డిఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు.?ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ, ఎంఎస్పి మాజీ అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు.

**బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం...**

1)మండల అధ్యక్షుడు: మాగి ముఖేష్ మాదిగ
2)?అధికార ప్రతినిధి: మంద వినోద్ మాదిగ
3)?ప్రధాన కార్యదర్శులు: మర్రికంటి గంగాధర్ మాదిగ, 4)మధు మాదిగ
5)?ఉపాధ్యక్షులు: చిలక రవికుమార్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ
6)?కోశాధికారి: మర్రి కిరణ్ కుమార్ మాదిగ
8)?కార్యదర్శులు: డేవిడ్ రాజ్ మాదిగ, యంగల నాగరాజ్ మాదిగ, తోటపల్లి సతీష్ మాదిగ ?మందకృష్ణ మాదిగకు ముఖేష్ కృతజ్ఞతలు ?తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు, సహకరించిన జిల్లా నాయకులకు నూతన అధ్యక్షుడు మాగి ముఖేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మాదిగ సామాజికవర్గ హక్కుల పోరాటానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, మర్రి కరణం మాదిగ, ప్రభాకర్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఆశీస్సులతో శ్యాం ప్రసాద్ మరో ముందడుగు.



**మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా డాక్యుమెంట్స్ రైటర్, రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవం..**
**సైదాపూర్ కు చెందిన పల్లటి శ్యాం ప్రసాద్ విజయ ప్రస్థానం.**
**2012లో హిమాలయ పర్వతాల అధిరోహణ, 2019లో కిలిమంజారోపై విజేతనం.**
**స్వయంకృషితో వ్యాపారంగంలో అంచలంచలుగా ఎదుగుదల.**
**గురువు మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశీస్సులతో మరో విజయానికి శ్రీకారం.**

**తెలుగు జ్యోతి దినపత్రిక 27 ఆగస్టు**
**సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**












సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ న్యూస్, సాహసమే ఊపిరిగా, లక్ష్యమే గమ్యంగా, స్వయంకృషిని ఆయుధంగా, చేసుకొని విజయాల బాటలో ముందుకు సాగుతున్న సైదాపూర్ గ్రామానికి చెందిన, పి శ్యాంప్రసాద్ మరో కీలకడుగు వేశారు. కొండాపూర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్యామ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. డాక్టర్ ప్రవీణ్ కుమార్ రాకతో కొండాపూర్ మండలానికి చెందిన, బి ఆర్ ఎస్ నాయకులు, కొండాపూర్ మండలం ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రవీణ్ కుమార్ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కొండాపూర్ లో పండుగ వాతావరణం కనిపించింది. డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో పూలమాలతో సత్కరించినారు. బాణాసంచా పేలుళ్లు, డిజె సౌండ్ తో, కొండాపూర్ అంబేద్కర్ చౌక్ దగ్గర ఘన స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి మొదటగా పూలమాలలు సమర్పించినారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. సైదాపూర్ గ్రామానికి చెందిన, పి శ్యాంప్రసాద్ తన జీవిత ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, ప్రతి అడ్డంకిని ఒక అవకాశం గా మలుచుకుంటూ ముందుకు సాగారు. 2012లో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ హిమాలయ పర్వతాలను అధిరోహించి విజయం సాధించడం పట్టుదల, ధైర్యానికి నిదర్శనగా నిలిచింది. అక్కడితో ఆగకుండా, నా లక్ష్యమే గెలుపు, అనే సంకల్పంతో 2019లో దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి మరో విజయాన్ని సొంతం చేసుకున్నారు. పర్వత శిఖరాలను అధిరోహించిన అదే పట్టదలతో జీవితంలోను ఒక్కో మెట్టు ఎక్కుతూ తన ప్రయాణాన్ని కొనసాగించారు. తన స్వీయ ప్రతిభ, తెలివితేటలు, కష్టపడే తత్వంతో ఉన్నత విద్యను అభ్యసించి అనంతరం వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు. ప్రారంభంలో ఎదురైన ఎన్నో సవాలను అధిగమిస్తూ ఒక్కో అడుగు, ఒక్కో విజయం, ఒక్కో మెట్టు అనే విధంగా తన వ్యాపార ప్రస్థానాన్ని విస్తరించుకున్నారు. నేడు తాను ఎదగడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవడం ఆయన విజయానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పి శ్యాంప్రసాద్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న గురువు శిశువుల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ శ్యాం ప్రసాద్ లోని పట్టుదల, లక్ష సాధన, సాహస స్ఫూర్తి ఆయనను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయ శిఖరాలను అధిరోహిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీస్సులు అందించారు. గురువు తన శిష్యుడి విజయాన్ని స్వయంగా అభినందించి, భవిష్యత్ ప్రస్థానానికి ఆశీస్సులు అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్వత శిఖరాలను అధిరోహించిన పి శ్యాంప్రసాద్, ఇప్పుడు వ్యాపార రంగంలోనూ విజయ శిఖరాలను అధిరోహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తారని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్, ఏం విటల్ కొండాపూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, చింతకుంట మల్ల గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు, డీ రామచంద్రయ్య మాజీ సర్పంచ్, పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, చింతకుంట రామా గౌడ్ సర్పంచ్, ఎండి రుక్మద్దీన్ మాజీ సర్పంచ్, నర్సింలు మాజీ సర్పంచ్, సత్యానందం, శ్యామ్ రావు, ప్రవీణ్, చింతకుంట లక్ష్మణ్ గౌడ్, కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయమూర్తి విజయరాజు, స్వేరోస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బిబిపేట రాజు, వినోద్ కుమార్, లలిత, పల్లవి, అనిత, మల్లేష్ గౌడ్, ప్రకాష్, తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్వేరోస్ నాయకులు, అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి ఘనంగా సన్మానించినారు.

## కైసర్ నగర్ 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ సొసైటీలో ఆరోగ్య శిబిరం

**ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు**

**తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్ : ఆగస్టు 27**



కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలోని కైసర్ నగర్ 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. కాలనీ వాసుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ ఆరోగ్య శిబిరంలో పలువురు స్థానికులు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు, సలహాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకెళ్లి తగిన సూచనలు పొందే అవకాశం కల్పించడం పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలను తీసుకురావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోలేని వారికి ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కైసర్ నగర్ 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ సొసైటీలో ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని వారు కోరారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు అవసరమైన సమయంలో వైద్య సహాయం పొందేందుకు దోహదపడతాయని అన్నారు.కేవలం ఆరోగ్య శిబిరాలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ముందుకు రావాలని కాలనీ వాసులు ఆకాంక్షించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ వేణు సాధుల, వైస్ చైర్మన్ బ్రహ్మనాయుడు, అడ్వైజర్ సాజిత్ రహమాన్, మోహన్ రెడ్డి, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు. సొసైటీ ప్రతినిధులు, స్థానికులు, ప్రజలు పాల్గొని ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేశారు.ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల కైసర్ నగర్ 2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ నిర్వాహకులను పలువురు అభినందించారు.

## పాత స్నేహానికి కొత్త జ్ఞాపకం.. కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డికి ఘన సన్మానం డిగ్రీ నాటి మిత్రులు



**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 27 తెలుగు జ్యోతి**

కొత్తూరు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున రెడ్డిని మేకగూడ గ్రామ యువ నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి డాక్టర్ నరసింహ మరిపల్లి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.డిగ్రీ చదువుకునే రోజుల నుంచే ఆత్మీయ మిత్రులైన నాగార్జున రెడ్డి, డాక్టర్ నరసింహ మరిపల్లి చాలాకాలం తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మరిపల్లి సీఐ నాగార్జున రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నరసింహ మాట్లాడుతూ.. తన పాత మిత్రుడు నాగార్జున రెడ్డి కొత్తూరు సీఐగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కొత్తూరు పరిధి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

పాత మిత్రులు మళ్లీ ఒకే వేదికపై కలవడం ఆనందంగా ఉందని మేకగూడ, సంఘీగూడ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంటెల సత్తయ్య, యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మరిపల్లి సత్తయ్య, మల్లేష్, పీఏసీఎస్ డైరెక్టర్ మామిళ్లపల్లి శ్రీను, రాములు, రామచంద్రి, రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో భారీ ప్రక్షాళన..

**కర్నూలు** : శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ ప్రక్షాళన ప్రారంభమైంది. పరిపాలనలో సమర్థత, పారదర్శకత కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను అంతర్గతంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పులు దేవస్థానం దైనందిన కార్యకలాపాల్లో మెరుగైన సమన్వయాన్ని తీసుకువస్తాయని అంచనా. నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ స్థాయిలో అంతర్గత బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. పరిపాలనలో మార్పులు, విధుల నిర్వహణలో సమన్వయం కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను స్థానికంగా అంతర్గత బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పర్యవేక్షణ స్థాయి అధికారి నుంచి అటెండర్, హెల్పర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు వివిధ కేటగిరీలకు చెందిన సిబ్బంది ఈ బదిలీల్లో ఉన్నారు.దేవస్థానం పరిపాలన సౌలభ్యం, విధుల సమర్థవంతమైన నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతర్గత బదిలీలు చేపట్టినట్లు ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఇతర విభాగాలు, స్థానాల్లోకి మార్చడంతో పరిపాలనా వ్యవస్థలో కొత్త సమీకరణాలు చోటుచేసుకోనున్నాయి.బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే సంబంధిత ఉద్యోగులు ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల నుంచి రిలీవ్ అయి, ఉత్తర్వుల్లో కేటాయించిన నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఈఓ స్పష్టం చేశారు. ఉద్యోగుల విధుల మార్పు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని అధికార యంత్రాంగం ఆదేశించింది.ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో పలు అంశాలు వివాదాలకు దారితీసిన నేపథ్యంలో తాజా బదిలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈఓ శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో

# శంషాబాద్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి వివాహ వేడుక









**నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి**
**వివాహ వేడుకకు హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ మల్లు రవి, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు**

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 27 (తెలుగు జ్యోతి):

శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి, శివకుమార్ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుద్ రెడ్డి, నవీన్ యాదవ్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులు**

వివాహ వేడుకకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరై నూతన వధూవరులు రాణి, శివకుమార్‌లను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రాకతో వివాహ ప్రాంగణంలో సందడి నెలకొంది.
స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎంపీ మల్లు రవి తదితరులు కూడా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందజేశారు.

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హాజరు**

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులను కలిసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

**డీసీపీ శిరీష ప్రత్యేక శుభాకాంక్షలు**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి, శివకుమార్ నూతన వధూవరులను డీసీపీ శిరీష అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖకు చెందిన పలువురు అధికారులు కూడా వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

**వివాహ వేడుకలో పోలీసు అధికారుల సందడి**

కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, కొత్తూరు సీఐ నాగార్జునరెడ్డి, పట్టణ సీఐ సీతారాం, నందిగామ సీఐ వీరబాబు, కేశంపేట సీఐ నరహరి, రూరల్ సీఐ శ్రీనివాస్, సీఐలు నరసయ్య, విజయ్‌కుమార్, ప్రసాద్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

**భారీగా హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు**

వివాహ వేడుకకు కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ బసవప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, కేశంపేట మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, హాజరయ్యారు. అలాగే కొత్తూరు-నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. సుదర్శన్ గౌడ్, దేపల్లె కుమారస్వామి గౌడ్, ఎల్లారం శేఖర్‌రెడ్డి, నందిగామ మండల సర్పంచులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం, గొల్లపల్లి అశోక్, బుగ్గ సాలయ్య, మల్లేష్, ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్,వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు.
చేగూర్ రేషన్ డీలర్ యం. శ్రీనివాస్ గౌడ్, చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్లు అన్నారం నరసింహ గౌడ్, గుండాల సాములయ్య, పబ్బే శ్రీశైలం, బుగ్గ శివశంకర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా వేడుక**


మల్లికా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకకు ప్రముఖుల హాజరుతో ప్రత్యేక శోభ సంతరించుకుంది. ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురు గూడెం లో ఎల్లమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న నాయకులు.



తెలుగు జ్యోతి దినపత్రిక 27 ఆగస్టు సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ న్యూస్, ఎదురుగూడెం గ్రామంలో నూతనంగా ఎల్లమ్మ గుడి నిర్మాణం జరిగింది, ఈరోజు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్, మరియు ఉపసర్పంచ్ మల్లేశం ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు ఎం విటల్ కొండాపూర్ మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ కొండాపూర్ పార్టీ అధ్యక్షులు, డి రామచంద్రయ్య మాజీ సర్పంచ్, జి మోహన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి, ఎండి రుక్మద్దీన్ మాజీ సర్పంచ్, శ్యామ్ రావు మాజీ ఎంపీటీసీ సభ్యులు, డి శేఖర్ , మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ,కిష్టారెడ్డి, పాండు, హనుమంత్ రెడ్డి, రాజు పంచాయతీ సభ్యులు, నరసింహారెడ్డి పంచాయతీ మాజీ సభ్యులు, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అతిథులుగా వచ్చిన కొండాపూర్ మండలం నాయకులను గ్రామస్తులు స్వాగతించి శాలువాలతో సత్కరించినారు. ఏం విటల్ కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం, కృప, దీవెనలు ఎదురుగూడెం గ్రామ ప్రజల పైన కొండాపూర్ మండల ప్రజల పైన ఉండాలని, ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. తెలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా ఎల్లమ్మ తల్లి దీవించాలని కోరినారు. ఎల్లమ్మ తల్లి మందిర నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# మల్లంపేట్‌లో భారీ లోడ్ లారీ బీభత్సం





**విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో స్తంభించిన ట్రాఫిక్!**
**ప్రమాదం జరిగే వరకు అధికారుల స్పందన ఉండదా?**
**పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటున్న స్థానికులు**

తెలుగు జ్యోతి న్యూస్ మల్లంపేట్ : ఆగస్టు 27

మల్లంపేట్: భారీ లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటన మల్లంపేట్ పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. లారీ ఢీకొనడంతో విద్యుత్ స్తంభం దెబ్బతినగా, రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.
అయితే ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ లోడుతో వెళ్లే వాహనాల వల్ల గతంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే అధికారులు స్పందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

**ప్రమాదం జరిగే వరకు ఎందుకు వేచి చూడాలి?**

మల్లంపేట్ పట్టణంలో భారీ వాహనాల రాకపోకలపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు. రహదారుల పరిస్థితి, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, భారీ వాహనాల రాకపోకలు వంటి అంశాలను సంబంధిత శాఖలు ముందుగానే పరిశీలించి ప్రమాదాలను నివారించాల్సి ఉన్నప్పటికీ, ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలకు అవకాశం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
"ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా? ముందస్తుగా చర్యలు తీసుకోవడానికి ఫిర్యాదులు సరిపోవా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ఎలక్ట్రికల్, ట్రాఫిక్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్, ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి భారీ వాహనాల రాకపోకలను పర్యవేక్షించాలని కోరుతున్నారు. అనుమతులకు మించి భారీ లోడుతో వాహనాలు వెళ్తున్నాయా? నిర్దేశిత మార్గాల్లోనే వాహనాలు ప్రయాణిస్తున్నాయా వాహనాల లోడ్ పరిమితులను పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, విద్యుత్ స్తంభాల విషయంలోనూ సంబంధిత అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రాణ నష్టం జరిగి ఉంటే బాధ్యత ఎవరిది?**

ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం సంతోషకరమని స్థానికులు పేర్కొన్నారు. అయితే ఇదే ప్రమాదం రద్దీ సమయంలో జరిగి ఉంటే పరిస్థితి మరింత విషమంగా ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకవేళ ఈ ప్రమాదంలో ఎవరికైనా ప్రాణ నష్టం జరిగి ఉంటే బాధ్యత ఎవరు వహించేవారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రాణ నష్టం సంభవించిన తర్వాత విచారణలు, చర్యల కంటే ముందుగానే ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఫిర్యాదులకు స్పందన లేకపోతే ప్రజల భద్రత ఎలా?**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు తేలికగా తీసుకోకుండా వాటిపై వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఒక ప్రాంతంలో ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితులపై పలుమార్లు ఫిర్యాదులు వస్తున్నప్పుడు వాటిని పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. మల్లంపేట్‌లో జరిగిన తాజా ఘటనను హెచ్చరికగా తీసుకుని సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలన చేపట్టి, భారీ వాహనాల నియంత్రణ, విద్యుత్ స్తంభాల భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దని స్థానికులు స్పష్టం చేశారు.

# ధరల మంటలు.. కుటుంబ బడ్జెట్ బేజారు



-మొదటిపేజీ తరువాయి

వస్తువుల ధరలను ప్రతిబింబించే ఆహార ద్రవ్యోల్బణం 5.52%గా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ద్రవ్యోల్బణం మరింత ఎక్కువగా 5.79 శాతంగా నమోదైంది. దీనికి భిన్నంగా తెలంగాణలో మొత్తం ద్రవ్యోల్బణం 6.32%గా ఉండటం రాష్ట్ర ప్రజలపై ధరల భారం ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తోంది. దేశ సగటుతో పోలిస్తే తెలంగాణలో ధరల పెరుగుదల అధికంగా ఉంది. ప్రతి కుటుంబం నెలవారీ వంటింటి ఖర్చులో కనిపిస్తున్న అదనపు భారానికి ఇది అద్దం పడుతోందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హైదరాబాద్ మార్కెట్లలో ఉల్లిగడ్డ కిలో రూ.50--55 పలుకుతోంది. బోయిన్‌పల్లి హోల్‌సేల్ మార్కెట్‌లో అదే ఉల్లి రూ.30--35 మధ్య లభిస్తుండగా, రైతుబజార్లలో రూ.40--44 విక్రయిస్తున్నారు. అదే రిటైల్ మార్కెట్‌కు చేరే కొద్దీ ధర గణనీయంగా పెరుగుతోంది. అలాగే, క్యారట్, చిక్కుడు, బీన్స్, వంకాయలు తదితరాల ధరలు కూడా భారీగా పెరగడంతో కుటుంబాల నెలవారీ కూరగాయల ఖర్చు భారీగా పెరిగింది. పప్పుల ధరలు సైతం సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. బియ్యం ధరలు సైతం బెంబేలెత్తిస్తున్నాయి. మూడు నెలల క్రితం సన్న బియ్యం ధర కిలో రూ.48--55 ఉండగా, ఇప్పుడు 65--70 వరకు ఉన్నాయి.

### రాష్ట్రంలో ప్రభుత్వ జోక్యం అవసరం

రాష్ట్రంలో హాకా, రైతుబజార్ల ద్వారా సబ్సిడీ ధరలకు ఉల్లి, ఇతర నిత్యావసరాలను అందుబాటులోకి తేవాలనే డిమాండ్ పెరుగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరిగాయని చెబుతున్న అధికారులు రేట్ల తగ్గింపునకు సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి సూచనలు చేయకపోవడం గమనార్హం. పండుగల సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ధరలపై మరింత ఒత్తిడి నెలకొనే అవకాశం ఉంది. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్‌లోకి ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను పెంచడం, రైతుబజార్లలో నిల్వలు పెంచడం, హోల్‌సేల్--చిల్లర ధరల వ్యత్యాసాన్ని పర్యవేక్షించడం, అక్రమ నిల్వలు--కృత్రిమ కొరతపై నిఘా పెంచాల్సిన అవసరం ఉంది.

### ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు

మునుపటి పంట నిల్వలు తగ్గిపోవడం, కొత్త పంట మార్కెట్‌కు రావడానికి ఇంకా సమయం ఉండటం. ఉత్పత్తి తగ్గిన సమయంలో డిమాండ్ పెరగడంతో ధరలపై ఒత్తిడి పెరిగింది.

పలు ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడం, పొలాల నుంచి మార్కెట్లకు సరుకు రవాణాలో ఆలస్యం ఏర్పడటం. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాల్లో వర్షాలు పంటల కోత, రవాణాపై ప్రభావం చూపుతున్నాయి.

శ్రావణ మాసం, రాబోయే వినాయక చవితి వేళ స్వీట్లు, పిండివంటల తయారీ పరిశ్రమలు, హోటళ్లు, గృహాల నుంచి వినియోగం ఒక్కసారిగా పెరగడం.

అంతర్రాష్ట్ర రవాణా వ్యయం పెరగడం వల్ల మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రధాన మార్కెట్ల నుంచి వచ్చే సరుకుపై అదనపు భారంపడింది.

భారత్ దిగుమతి చేసుకునే ముడి పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలపై అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరగడం, దిగుమతి సుంకాల్లో మార్పులు.

### ఇంటి ఖర్చులకే సరిపోక..

హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో రవికిరణ్ అనే ప్రైవేటు ఉద్యోగి భార్య, ఇద్దరు పిల్లలతో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. నెలసరి వేతనం రూ.50 వేలు. గతంలో ఇంటి అద్దె, టూవీలర్ ఖర్చు, కిరాణా, కూరగాయలు, పాలు, పిల్లల చదువు, విద్యుత్, రవాణా, ఇతర ఖర్చులకు కలిపి సుమారు రూ.45 వేలు ఖర్చయ్యేవి. నెలకు రూ.5 వేలు పొదుపు చేసుకునేవారు. ఇప్పుడు కూరగాయలు, ఉల్లి, పప్పులు, నూనె, పాల ధరలు పెరగడంతో నెల ఖర్చు రూ.50 వేలకుపైగా అవుతోంది. ముఖ్యంగా కూరగాయలు, కిరాణాపై నెలకు రూ.3వేల వరకు అదనంగా ఖర్చవుతోంది. దీంతో గతంలో పొదుపు చేసిన రూ.5 వేలు ఇప్పుడు ఇంటి ఖర్చులకే సరిపోని పరిస్థితి. పిల్లల వినోదం, కొత్త దుస్తులు, బయట భోజనాలు తగ్గించడంతోపాటు పొదుపును కూడా వదులుకోవాల్సి వస్తోంది.

## గాజులరామారంలో వాఫిల్ క్యాసిల్ ఘనంగా పూజా కార్యక్రమం నూతన అవుట్లెట్ కు శ్రీకారం







వాఫిల్ ప్రియులకు కొత్త రుచుల వేదికగా వాఫిల్ క్యాసిల్

తెలుగు జ్యోతి ఆగస్టు 27 హైదరాబాద్

గాజుల రామారాంలో వాఫిల్ ప్రియుల కోసం 'వాఫిల్ క్యాసిల్' పేరుతో 100 శాతం వెజిటేరియన్ ఫుడ్ అవుట్‌లెట్ ప్రారంభమైంది. ఆగస్టు 27న ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం, ఆగస్టు 30న వాఫిల్ క్యాసిల్‌ను ఘనంగా ప్రారంభించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ప్రారంభ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకమైన వాతావరణంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో వాఫిల్ క్యాసిల్‌లో సందడి నెలకొంది."టేస్ట్ ద రాయల్ వఫ్లే" అనే నినాదంతో ప్రారంభమైన ఈ అవుట్‌లెట్‌లో రుచికరమైన వివిధ రకాల వాఫిల్స్‌తో పాటు ట్రీట్స్, డెజర్ట్స్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. 100 శాతం వెజిటేరియన్ ఆహారాన్ని నాణ్యత, పరిశుభ్రతతో అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.యువతతో పాటు కుటుంబాలు, పిల్లలను ఆకట్టుకునేలా ప్రత్యేకమైన రుచులు, ఆకర్షణీయమైన ప్రెజెంటేషన్‌తో వాఫిల్ క్యాసిల్‌ను తీర్చిదిద్దారు. స్థానిక ప్రజలు తమ కొత్త ఫుడ్ అవుట్‌లెట్‌ను సందర్శించి రుచులను ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు. ఆగస్టు 30న గ్రాండ్ ఓపెనింగ్‌తో అందుబాటులోకి వచ్చిన వాఫిల్ క్యాసిల్, వాఫిల్ ప్రియులకు కొత్త రుచుల గమ్యస్థానంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# నేపాల్ వరద విధ్వంసం



-మొదటిపేజీ తరువాయి

సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. నేపాల్‌లో సంభవించిన భయానక వరదల ప్రభావం తీవ్రంగా కొనసాగుతోంది. ఈ విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. వీరిలో జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు పర్యాటక బృందాలకు చెందిన వారు కూడా ఉన్నారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. '288 మంది భారతీయులతో ప్రస్తుతం సంబంధాలు లేవు. వీరిలో కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారితో పాటు పలు ప్రాంతాల్లో పనిచేస్తున్నవారు ఉన్నారు. 73 మంది భారతీయులు త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో చేస్తున్నారు. తమిళనాడుకు చెందిన 37, 49 మందితో కూడిన రెండు బృందాలు, బంగాల్? చెందిన 32 మంది, కేరళకు చెందిన 33 మంది సహా పలువురి ఆచూకీ లేదు. వీరి ప్రస్తుత పరిస్థితిపై మరింత సమాచారం తెలుసుకునేందుకు కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్టు అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. అలాగే టిబెట్‌లోని 200 మంది భారతీయులు సాయం కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కష్టకాలంలో భారత్ నేపాల్‌కు అండగా నిలుస్తోంది' అని జైస్వాల్ తెలిపారు . అయితే ఆ తర్వాత తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

### హెల్ప్‌లైన్ నంబర్లు

భారతీయుల సమాచారం కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాఠ్?మండూ రాయబార కార్యాలయానికి ౦977 985 131 6807, ౦977 970 910 7500, ౦977 981 032 6117 నంబర్లలో వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించవచ్చు. భారత్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ౦91 11 2308 8718, ౦91 11 2308 8719 నంబర్లలో సంప్రదించవచ్చు. వాట్సాప్ కాల్స్, సందేశాల కోసం ౦91 9968291988 నంబర్‌ను వినియోగించవచ్చు.

### విదేశీయుల ఆచూకీపై ఆందోళన

ఈ విపత్తులో భారతీయులతో పాటు పలువురు విదేశీయుల ఆచూకీ కూడా తెలియడం లేదు. ఆస్ట్రేలియాకు చెందిన కనీసం 34 మంది యాత్రికులు, ట్రెక్కర్లు గల్లంతైనట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ తెలిపారు. కాఠ్?మండూలో ఉన్న 55 మంది మలేషియా పౌరులతోనూ సంబంధాలు తెగిపోయినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. న్యూజిలాండ్‌కు చెందిన ఐదుగురు కూడా ప్రభావిత ప్రాంతంలో ఉన్నట్లు భావిస్తున్నామని, వారి పరిస్థితిపై స్పష్టత లేదని ఆ దేశ అధికారులు తెలిపారు.

వరదల ధాటికి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం 35 వంతెనలు, 45 సస్పెన్షన్ వంతెనలు, 40 కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. 9 జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఫలితంగా అనేక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాజధాని కాఠ్‌మాండూను ఇతర ప్రాంతాలతో కలిపే నాగ్‌దుంగా-ముగ్లింగ్ జాతీయ రహదారి సహా 9 జిల్లాల్లోని కీలక రోడ్లపై రాకపోకలను నిలిపివేశారు.

## మియాపూర్ డీఏవీ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





సోదరభావాన్ని చాటిన విద్యార్థులు

మియాపూర్ , తెలుగుజ్యోతి ఆగష్టు 27:

మియాపూర్ లోని మాతృశ్రీ డీఏవీ పబ్లిక్ స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకుని సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆనందవల్లి ముఖ్య అతిథిగా హాజరై రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానుబంధానికి, రక్షణకు ప్రతీక ఈ పండుగ అని, భారతీయ సంస్కృతిలో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. సోదరభావంతో, ఐక్యతతో మెలగాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రంగురంగుల రాఖీలను ప్రదర్శించారు. చిన్నారుల సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిమబిందుసాగర్, హిమబిందుతో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాకు ఏ భేషజాలు లేవు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని తెలుసుకున్నారు. చిట్యాల ఫ్లైఓవర్ ఈ దసరా నాటికి పూర్తిచేయాలని, మిగుతాువి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. 6౦2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే తమ ధ్యేయుమని, అందుకోసం తమకు ఎలాంటి భేషజాలు లేవు అని మంత్రి స్పష్టం చేశుారు.

# తుమ్మిడిహెట్టి ఆనకట్ట అంశం సెప్టెంబర్ 1న సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రం



ప్రాణహిత నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తుమ్మిడిహెట్టి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై వచ్చే నెల ఒకటో తేదీన దిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల, మహారాష్ట్ర జల వనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు. తుమ్మిడిహెట్టి ఆనకట్టపై 2 రాష్ట్రాలతో సంప్రదింపులు : తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 26వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు లేఖ రాసి, రెండు రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి కూడా ఈ అంశాన్ని సీఎం తీసుకెళ్లారు. ఆ లేఖను ప్రధానమంత్రి కార్యాలయం జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపించింది. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు కూడా ఆగస్టు ఐదో తేదీన లేఖ రాసిన ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. తుమ్మిడిహెట్టి ఆనకట్టపై రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర జలసంఘం ఛైర్మన్?కు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. అందుకు అనుగుణంగా సెప్టెంబర్ ఒకటో తేదీన దిల్లీ సేవా భవన్?లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

### వివిధ అంశాలపై చర్చ

148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి మహారాష్ట్రతో గతంలో ఒప్పందం కుదిరింది. అయితే 152 మీటర్ల ఎత్తు ఉండేలా అంగీకారం సాధించేందుకు రాష్ట్రం ప్రయత్నిస్తోంది. 148 మీటర్ల వద్ద అవసరమైన నీటిని గ్రావిటీ ద్వారా తీసుకోవడం సాధ్యం కాదని, భారీ పంపులు వినియోగిస్తే విద్యుత్ వ్యయం పెరుగుతుందని కేంద్రానికి వివరించింది. తక్కువ విద్యుత్ వ్యయంతో, దీర్ఘకాలికంగా రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా ప్రాజెక్టును నిర్మించాలని భావిస్తున్నట్లు పేర్కొంది. సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనాల ప్రకారం నీటి లభ్యత పెరగడంతో పాటు అదనంగా అయ్యే ముంపు కూడా పరిమితంగానే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. వచ్చే నెల ఒకటో తేదీన జరగనున్న సమావేశంలో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర, ముంపు సంబంధిత అంశాలపై చర్చ జరగనుంది.


# డిసెంబరులో లెగసీ

డిసెంబరులో విశ్వక్ సేన్ 'లెగసీ' థియేటర్స్‌కి రానుంది. విశ్వక్ సేన్ హీరోగా సాయి కిరణ్ దైదా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'లెగసీ'. ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్న్?తన్నారు. యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్ రెడ్డి దైదా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కొత్త షెడ్యూల్ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గురువారం ప్రారంభమైంది. విశ్వక్ సేన్ పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. "మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో నెల రోజుల షెడ్యూల్ ప్లాన్ చేశాం. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం అంశాలతో సాగే ఈ కథలో ఒక వారసుడు ప్రమాదకరమైన ప్రపంచంలోకి అడుగుపెడతాడు. అతను తన తండ్రి గతానికి సంబంధించి దాగి ఉన్న నిజాలను ఎదుర్కొంటూ, శక్తివంతమైన ప్రత్యర్థులతో పోరాడుతూ తనపై పడిన వారసత్వపు భారాన్ని మోసే పరిస్థితిని ఎలా ఎదుర్కొన్నాడు? అన్నదే ఈ సినిమా కథనం" అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత.



# దసరా కానుకగా 'రణబాలి'

1854-1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పీరియాడిక్ పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. వివాహానంతరం అగ్ర కథానాయకుడు దేవరకొండ విజయ్, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం విడుదల తేదీని గురువారం మేకర్స్ ప్రకటించారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 16న 'రణబాలి' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో విజయ్ దేవరకొండ చేతిలో కత్తితో ఫెరోషియస్‌గా కనిపిస్తున్నారు. ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: ప్రమోద్ తమ్మినేని, కెమెరా: నీరవ్ షా, జిష్ణు భట్టాచర్జీ, సంగీతం: అజయ్-అతుల్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిల్మ్స్.





# ఫోర్బ్స్ కవర్‌పై అల్లు అర్జున్..

### అరుదైన ఘనత దక్కించుకున్న టాలీవుడ్ యువ హీరో

### వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100మందిలో బన్నీ

'పుష్ప' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ మరో అరుదైన ఘనతను సాధించారు. భారతదేశంలో వివిధరంగాల్లో ప్రభావం చూపిన 100మంది సెలబ్రిటీలతో రూపొందించిన ఫోర్బ్స్ ఇండియా 'షో స్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్‌పేజీపై ఆయన చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'సినిమా విజయానికి కథే ప్రధానం. ఏ భాషా చిత్రానికైనా అదే సూత్రం వర్తిస్తుంది. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు. ఆర్టిస్టుల స్టార్‌డమ్, ఇమేజ్ కంటే కథలో కొత్తదనం సినిమా విజయాన్ని నిర్ణయిస్తుంది' అని అల్లు అర్జున్ అభిప్రాయపడ్డారు. ఫోర్బ్స్ ఇండియా ప్రతీ ఏటా విడుదల చేసే ఈ జాబితాలో ఈసారి అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్‌బచ్చన్, మోహన్‌లాల్, రజనీకాంత్, రామ్‌చరణ్, షారుఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, అక్షయ్‌కుమార్, ఏఆర్ రెహమాన్, దుల్కర్ సల్మాన్, రణ్‌వీర్‌సింగ్, రిషబ్‌శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనారనౌత్ తదితరులు ఉన్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఇమేజ్ ను పక్కనబెడితే కనక వర్షమే!

ఒకప్పుడు సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే భారీ బడ్జెట్లు, వందల కోట్ల వ్యయంతో కూడిన విజువల్ ఎఫెక్ట్స్, స్టార్ హీరోల ఇమేజ్ మాత్రమే సరిపోతాయని భావించేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ ప్రేక్షకుల అభిరు చి కూడా మారుతోంది. ప్రస్తుతం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడానికి భారీ హంగులు మాత్రమే సరిపోవని, తెరపై కనిపించే కథలో బలం ఉండాలని చిత్ర పరిశ్రమ స్పష్టంగా గ్రహిస్తోంది. ఈ కొత్త ట్రెండ్‌కు నిదర్శనంగా ఇటీవలి కాలంలో వచ్చిన అనేక సినిమాలు నిలుస్తున్నాయి. స్టార్ ఇమేజ్‌ను నమ్ముకోకుండా విభిన్నమైన కథాంశాలతో వస్తోన్న చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద భారీ ఆదరణ లభిస్తోంది.



సమంత ప్రధాన పాత్రలో రిలీజ్ అయిన -మా ఇంటి



బంగారం-, అఖిల్ అక్కినేని నటించి -లెనిన్-, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన -కొరియన్ కనకరాజు-, మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం -ఇరుముడి- వంటి ప్రాజెక్ట్‌లు కొత్త కోణానికి అద్దం పడుతున్నాయి. ఈ చిత్రాలన్నీ సాధారణ ఇమేజ్ హంగులకు దూరంగా పూర్తిగా కంటెంట్ ... పాత్రల చుట్టూ తిరిగే కథాంశాలతో రూపుదిద్దుకున్నాయి. స్టార్ హీరోల ఇమేజ్, భారీ మార్కెట్ సమీకరణాలను పక్కన పెట్టి దర్శకుని విజన్‌ను నమ్మి చేసిన చిత్రాలివి. ప్రేక్షకులు కూడా రొటీన్ కమర్షియల్ ఫార్ములాను పక్కన పెట్టి కొత్తదనం ఉన్న కథలను ఎప్పుడూ ఆదరిస్తారని ఈ చిత్రాల ఫలితాలో మరోసారి నిరూపితమవుతోంది.ఇతర భాషల ప్రేక్షకులు సైతం బలమైన కంటెంట్ ఉన్న తెలుగు చిత్రాలకు బ్రహ్మరథం పడుతున్నారని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. భాషా భేదాలతో సంబంధం లేకుండా ఎమోషనల్ కనెక్ట్ ఉన్న సినిమాలను గ్లోబల్ ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటున్న తీరు అద్భుతంగా ఉంది. దీంతో నిర్మాతలు కూడా భారీ బడ్జెట్ రిస్కుల కంటే కంటెంట్ బేస్డ్ సినిమాల వైపు మొగ్గు చూపడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇది తెలుగు పరిశ్రమ పరిధిని మరింత విస్తృతం చేస్తోంది.నటీనటులు కూడా రెగ్యులర్ ఇమేజ్ ట్రాప్ నుంచి బయటపడి విలక్షణమైన పాత్రలు చేయడానికి ఈ ట్రెండ్ ఎంతగానో దోహదపడుతోంది. ప్రయోగాత్మక చిత్రాలు సైతం కమర్షియల్‌గా మంచి విజయాలను నమోదు చేయొచ్చ ని నిరూపితమవుతుండటంతో దర్శక నిర్మాతల్లో కొత్త ఉత్సాహం వెల్లువెత్తుతోంది. భవిష్యత్ లో కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల హవా మరింత ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఇమేజ్ కంటే కంటెంటే రాజు అనే నిజాన్ని టాలీవుడ్ మరోసారి బలంగా చాటి చెబుతోంది.భారీ బడ్జెట్ల ప్రయోగాలు విఫలమైన చోట బలమైన కథాంశాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఈ సరికొత్త ధోరణి ఇండియన్ సినిమా స్థాయిని మరింత పెంచి భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు రావడానికి బాటలు వేస్తోందనడంలో



మృణాల్ ఠాకూర్ ఆకర్షణీయమైన ఎరుపు రంగు క్రాప్ టాప్ మరియు గులాబీ రంగు స్కర్ట్‌లో

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223